**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 25 జూన్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : పశ్చిమ ఏజెన్సీ బుట్టాయిగూడెం మండలం పద్మవారి గూడెంలో అక్రమ అరెస్టు చేసిన గిరిజన మహిళ చోడెం దుర్గ తదితరులను విడుదల చేయాలనీ, అక్రమ కేసులు ఎత్తి వేయాలని, భూస్వాములపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని కోరుతూ...**

**ఆర్యా!**

బుట్టాయిగూడెం పద్మవారిగూడెంలో గిరిజనుల స్వాధీనంలో ఉన్న భూములపై గిరిజనేతర భూస్వాములు వివాదం సృష్టించారు. చట్టరీత్యా హక్కు లేకపోయినా గిరిజనేతరుల తరపున పోలీసులు 12.06.2020న జోక్యం చేసుకొని గిరిజనులపై లాఠీ ఛార్జి చేశారు. గిరిజన మహిళ సి.పి.ఎం నాయకురాలు, మండల కమిటీ సభ్యురాలు, చోడెం దుర్గ అలాగే బేతి కిషోర్, తెల్లం మునేశ్వరరావులను పోలీసులు అరెస్టు చేశారు. గిరిజనులపై లాఠీచార్జీ చేసిన తోపులాటలో మంటల్లో పడిన చోడెం దుర్గ, బేతి కిషోర్‌లను కొట్టుకుంటూ, లాక్కుంటూ పోలీసులు వ్యాన్‌లో పడివేసి తీసుకువెళ్ళారు. కాలిన గాయాలతో ఉన్న చోడెం దుర్గను 12వ తేదీ రాత్రంతా పోలీసులు కస్టడీలో ఉంచి 13న జంగారెడ్డి గూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఒక ప్రక్క ఆమెను అరెస్టు చేయలేదని చెబుతూనే ఆమె చుట్టూ పోలీసు పహారా ఉంచి బంధు మిత్రులను సైతం ఆమెకు సహాయం అందనీయకుండా ఆటంకపరిచారు. బేతి కిషోర్‌ను జూన్ 12,13 తేదీల్లో రెండు రోజులు తమ నిర్బంధంలో ఉంచుకొని 14న అరెస్టు చూపెట్టారు. వీరితో పాటు 12 మంది గిరిజనులపై 307 వంటి సెక్షన్లతో అక్రమ కేసులు బనాయించారు. చేయని నేరానికి కిషోర్, మునేశ్వరరావులను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

పద్మవారి గూడెంలో 25 ఎకరాలపై గిరిజనుల భూములపై గిరజనేతరులు కొంత కాలంగా వివాదం సృష్టించారు. ఆర్.ఎస్ నెం:1256, 1260/1,2,1271/2, 1263/2,1257లలో పద్మం దుర్గారావు, పద్మం సింగరాజు ఇంకా కొంత మంది గిరిజనులు 25 ఎకరాలను గత పాతికేళ్ళుగా సాగు చేసుకొని జీవిస్తున్నారు. ఈ భూములకు గిరిజనులకు అసైన్డ్ పట్టాలున్నాయి. ఆర్.ఎస్.ఆర్, ఇతర రికార్డులలో వారి పెద్దల పేర్లు ఉన్నాయి. రామన్న గూడెంకు చెందిన గిరజనేతరులు నిమ్మ రఘురాంబాబు, సత్యనారాయణ, సుబ్రమణేశ్వరరావు తాము కొనుగోలు చేసామంటూ దొంగ రికార్డులు సృష్టించి వివాదం ప్రారంభించారు. పలుమార్లు తహశీల్దారు, ఆర్.డి.ఓ రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని, భూ సర్వే చేయిస్తామని చెప్పి సర్వే చేయించకుండా వాయిదాలు వేశారు. దీనితో గిరిజనులు ఎస్‌డిసి కోర్టు కె.ఆర్.పురంలో ఎస్.ఆర్ నెం: 0746/ 2018న ఫిటిషన్ వేసి ఉన్నారు.

బుట్టాయిగూడెం తహశీల్దార్, ఆర్.డి.ఓలు కనీసం గిరిజనులను పిలవకుండా, ఉభయుల సమక్షంలో రికార్డులు పరిశీలన చేయకుండా ఏక పక్షంగా గిరజనేతర భూస్వాములకు అనుకూలంగా ప్రొటెక్షన్ ఆర్డర్ ఇచ్చారు. ఆ మేరకు వందలాది మందికి పైగా పోలీసు బలగాలు (12.06.2020న) భూముల్లోకి ప్రవేశించి భూస్వాములకు అండగా నిలిచారు. ట్రాక్టర్లతో భూములు దున్నించే ప్రయత్నం చేయగా అడ్డుపడ్డ గిరిజనులపై లాఠీచార్జీ చేసి భీతావాహం సృష్టించారు. చోడెం దుర్గ, బేతి కిషోర్‌లను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశారు. గిరిజన మహిళను రాత్రంతా పోలీసులు తమ నిర్బంధంలోనే ఉంచారు.

"త్రిప్పి చూడగలరు"

ఇరవై ఏళ్ళుగా సాగుతున్న ఈ భూ వివాదాలను పరిష్కరించాలని గిరిజనులు కోరుతూ ఉంటే అది చేయకుండా ఆలస్యం చేసి ఇప్పుడు భూస్వాముల కొమ్ముకాస్తున్నారు. 1/70, పీసా చట్టాలు ఉన్నాయి గనుక గిరిజనులపై రెవెన్యూ, పోలీసు అధికారులు భూముల వద్దకు రాలేదు. చట్ట విరుద్ధంగా భూములు ఆక్రమించి గిరిజనులపై దాడులు చేస్తున్న గిరిజనేతర భూస్వామిని ఒక్కరిని కూడా అరెస్టు చెయ్యలేదు. వారిపై కేసు నమోదు చేయలేదు. వీటిని బట్టే ప్రభుత్వాధికారులకు గిరిజనుల పట్ల ఉన్న తీవ్ర వివక్ష వెల్లడవుతుంది.

భూ వివాదాల్లో గిరిజనులు, గిరిజనేతరులు ఉభయుల సమక్షంలో సమగ్ర రికార్డు పరిశీలన చేసి, గిరిజనులు దీర్ఘకాలం సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాము. ఇందుకు తగు చర్యలు తీసుకోవాలని, అక్రమంగా అరెస్టు చేసిన చోడెం దుర్గ, బేతి కిషోర్‌లను తక్షణం విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, భూ అక్రమాలకు పాల్పడి, గిరిజనులను వేధిస్తున్న భూస్వాములపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ మేరకు బుట్టాయిగూడెం మండలం రామన్నగూడెం గిరిజనేతర భూస్వాములపై తగిన చర్యలు తీసుకోవాలి, పద్మవారి గూడెం గిరిజనులకు సదరు భూములు అప్పగించాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పేనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి